# పాపం! కృష్ణమూర్తి!

‘హృషీకేశం’

ఏ నెలకా నెల...తన కొచ్చే జీతపు రాళ్లలో కొద్దో గొప్పో మిగులుద్దా మనుకుంటూన్న కృష్ణమూర్తి, ఆ నెల ఫస్టు తారీఖు జీతం పుచ్చుకోగానే ... ఏమైనాసరే, ఆ నెల తప్పకుండా ఒక్క అయిదు రూపాయలన్నా మిగిల్చి తీరాల్సిందే అనుకున్నాడు ...!...సమిష్టిగా వుంటూన్న అతని కుటుంబంలో ... అన్నగారి తాలూకు చిన్న కుటుంబం ... అతను, తల్లి, తమ్ముడు ... నూతనంగా వచ్చిన అతని అర్ధాంగి ... మెంబరు!...అర్ధాంగి ఇంకా కాపురానికి రానేలేదు! ... ఇహ తన కొక్కడికి ఓ యాభైరూపాయలు ఇంట్లో యిచ్చి...తన వంతుకు వచ్చే పాతిక రూపాయల్లో ... ఓ అయిదు రూపాయలు మిగల్చుకో లేకపోతే...అందులో యిప్పుడే మిగల్చుకో లేకపోతే....ఇహ ముందు ముందు... వేరింట కాపురం పెట్టే.. సంతానం పెరిగితే...మిగుల్చుకునేది మాత్రం ఏముంది?...అని అతనిబాధ!... కాని ఆ మిగుల్చుకోడమే అతనికి చేతగాకుండావుంది. అతను...సినిమాలు...కాఫీ హోటళ్ళు మానుకుని...ఎంత పొదుపుగా ఖర్చు చేద్దామనుకున్నా...అతనికి తెలియకుండానే అనుకోని ఖర్చులో...పాతిక రూపాయలు హరించుకొని పోతున్నై!... అందుకే ఆ నెల మరీ అంత గట్టిగా అనుకున్నాడు కృష్ణమూర్తి...!......

...ఆ విధంగా నిశ్చయించుకున్న కృష్ణమూర్తి...ఆఫీసునుండి రెండుమైళ్ళు కొడ్డంబడి నడచివచ్చి...చొక్కా విప్పి వంకెనకు తగిలించ బోయాడు. ప్రొద్దున పది గంటలనుంచి చెమటకు తడిసి ముద్దైన ఆ చొక్కా అతని శరీరాన్నొదిచి రాదల్చుకోలేదు! తత్కారణంగా...అతడు బలవంతంగా తీసిన ఫలితంగా...వీపున రెండంగుళాలమేర పర్రుమనచిరిగిపూరుకుంది!...

...ఇది అతని నిశ్చయానికి ఆదిలోనే ఎదురైన మొదటిదెబ్బ!...అతనికున్నది నాలుగు చొక్కాలవుతే...రెండు యింట్లో ... రెండు చాకలింటో! ప్రస్తుతం అతని ఒంటి మీదున్నది రెండో చొక్కా! "ఆ పేం తొడుక్కుంటావ్...కృష్ణమూర్తీ?..." అని ఆ చిరిగినచొక్కా అతనిని ప్రశ్నిస్తున్నట్లుగా తోచింది అతనికి. కాని తిరిగి ఆ విడిచినచొక్కానే వేసుకుందామా అనుకున్నాడు!...దాని దుర్గంధం భరించేదలా? ...పోనీ చినిగింది కుట్టించి వేసుకుందామా అంటే అది అతనికి చేతగానిపని!...

...అందుకనే వెంటనే బట్టలషాపుకెళ్ళి కుడ్డకొని ఐదురూపాయ లొదలించుకొని ఇల్లు చేరాడు!...

...ఆ మర్నాడు దర్జాగా కొత్తచొక్కా వేసుకొని మేలు రకం పంచకట్టి ఆఫీసుకు వెళ్ళిన కృష్ణమూర్తిని చూచి తోటి గుమాస్తాలంతా ‘ఏంకృష్ణా! ... ఏంగిరాకీ? ... అంతా మాకేనా...మాకుగూడా వుందా?" అంటూ నోరు చప్పరించారు. అంతటితో పూరుకున్నా బాగుండేది. కాని వారలా చేయలేదు. చేయదల్చుకో లేదుకూడాను. మధ్యాన్నం లంచ్‌టైంలో "నాచొక్కా చినిగిపోతే కుట్టిచ్చుకున్నానురా! అని గోలపెడుతున్నా వినిపించుకోకుండా బలవంతాన హోటల్కు లాక్కెళ్ళి రెండురూపాయలొదిల్చి మెల్లగా ఒక్కొక్కరే బయట కొచ్చేశారు...!

పదిహేనో తారీఖు లెక్క చూచుకున్న కృష్ణమూర్తికి తను పొదుపు చేయటంలో ఘనవాలేదు అన్న ధైర్యం గల్గింది! అవును మరి...పదిహేన్రోజులకు అయినఖర్చు పది రూపాయలేగ!...

...పదహారవతారీఖు...పన్నెండు గంటలకు ఆఫీసులో కృష్ణమూర్తిదగ్గరకు...ఎవరో ఒకాయన రశీదుపుస్తకాలు, ప్రాంసిస్యాపస్ నోటీసులుపట్టుకొని దక్కా వచ్చాడు!... ఎవరా అని ఆరాతీయగా కృష్ణమూర్తికి తెలిసినవిషయం అతగాడు వృత్తిపన్ను సంబంధీకుడని!...రెండేళ్ళనుంచి బకాయిపడకను "అంతడబ్బు ఒక్కసారిగా యిచ్చుకోలేను" అని నసిగినా ప్రాసిక్యూషన్ నోటీసు చూచిన తరువాత నాలుగు రూపాయలు చెల్లించి రశీదులందుకున్నాడు కృష్ణమూర్తి! ...తప్పదు మరి!...

నెలలో యింకా పదునాలుగు రోజులు గడవాలి!... ఓ అరు వాటికి కేటాయించి మిగిలిన అయిదు పెట్టెఅడుగున భద్రంగా దాచివుంచాడు!...

కాని విచిత్రమేమిటంటే ముప్పయ్యో తారీఖు వచ్చినా అది అలాగే వుండగలిగె!.. కాని ఆనాటి మధ్యాన్నం తన అత్తయూర్నుంచి వచ్చిన ఉత్తరం చూచేసరికి కృష్ణమూర్తి కూర్చున్న కుర్చీలోనే వెనకకు చెంగిలపడిపోయాడు!...ఏవో నోములు తీయిస్తున్నారట...అర్జంటుగా రమ్మని కబురు!...పోకపోతే అర్ధాంగి మనసు నొప్పించినట్లవుతుందేమో!—మరి పోతే పదిరూపాయలేమో ఖర్చుకింద కావాల్సిందే!...అందుకే గుమాస్తాలకు జీవితంలో.. నిశ్చయాలు, ఆశలు...ఆదర్శాలు వుండకూడదటూంటారు అనుకున్నాడు కృష్ణమూర్తి!... ఆనాటిసాయంత్రం...రెండు రోజులు సెలవుపెట్టి...ఆ సెలవుతోబాటు...తోటి గుమాస్తా వడిగి ఓ అయిదు చేబదులు పుచ్చుకొని... మొత్తం పదిరూపాయల్తో అత్తూరెళ్లాడు...పాపం...కృష్ణమూర్తి!... ★

---

వాళ్ళెంతమంది లేరు? చీమలనుతింటే కళ్లు పెద్దవుతాయనీ, చలువనీ, చెప్పేవారెంత మంది? ఇలాగే యింకా ఎన్నో, ఎన్నో!

ఇదంతా చదివి నేనేదో హోటలు ప్రాపయిటర్నని మాత్రం తప్పుదోవను పడవద్దు. నేను వారి శ్రేయోభిలాషిని మాత్రమే. ఎందుకంటే వారు మనకు తిండి పెడుతున్నారు. అన్నపూర్ణ లాంటివారి ‘నా భోజన హోటలు’ని ఎందుకన్నానంటే ఆ భోజన హోటల్లో నేను భోజనం చేస్తున్నాను గనుక. ★


## అసాధారణ చికిత్స

అకలు వదలుకొన్న కుష్ఠ రోగులకు ఆరు వారాల అసాధారణచికిత్స అకలు రేకెత్తించును. మొండి చర్మ వ్యాధులకు కూడా చికిత్స చేయబడును.

వెంటనే సంప్రతించండి:

అశోక్ స్కిన్ క్లినిక్

1/200, టంకసాల వీధి,

(రాముని గుడిదగ్గర) మద్రాసు-1.

శని, ఆదివారాలలో మాత్రం పనిచేయును